


# అల్లరి

*యేసయ్య దివ్యమైన నామమునకు మహిమ కలుగును గాక!*

మూల వాక్యము: మత్తయి 27:24 పిలాతు అల్లరి ఎక్కువగుచున్నదే గాని తనవలన ప్రయోజనమేమియు లేదని గ్రహించి, నీళ్లు తీసికొని జనసమూహము ఎదుట చేతులు కడుగుకొని ఈ నీతిమంతుని రక్తమునుగూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడని చెప్పెను.

కీర్తన 83:2 నీ శత్రువులు అల్లరి చేయుచున్నారు నిన్ను ద్వేషించువారు తల యెత్తి యున్నారు

**దేవునికి మహిమకరంగా, ఘనముగా ఉండేది ఏదైనా అల్లరి కాదు. అల్లరికి నిర్వచనం ఏంటి? ఈ రోజు పెంతెకొస్తు సంఘాల వారిని చూసి, వారు భాషల్లో మాట్లాడటం చూసి, ఎవరైనా గట్టిగా ఆరాధన చేసినా, హల్లెలూయా అని కేకలు వేసినా మనం బుద్ధిహీనంగా అది అల్లరి అని చెబుతున్నాం. దైవ సంబంధమైనది ఏది అల్లరి కాదు. వాక్య వ్యతిరేకమైనదే అల్లరి అని గ్రహించాలి.**

మత్తయి 26: 5 **అయితే ప్రజలలో అల్లరి కలుగకుండునట్లు పండుగలో వద్దని చెప్పుకొనిరి.**

1. **దేవుడు అల్లరికి కర్త కాదు:**

   1 కొరింథి 14:33 ఆలాగే పరిశుద్ధుల సంఘము లన్నిటిలో **దేవుడు సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాడు.**

2. **దేవుడు జనముల అల్లరి చల్లార్చువాడు:**

   కీర్తన 65:7 ఆయనే సముద్రముల ఘోషను వాటి తరంగముల ఘోషను **అణచువాడు జనముల అల్లరిని చల్లార్చువాడు.**

3. **అల్లరి ఎవరు చేస్తారు?**

   **a. పనిపాటులు లేనివారు అల్లరి చేయుదురు:**

   అ. కా. 17:5 అయితే యూదులు మత్సరపడి, **పనిపాటులు లేక తిరుగుకొందరు** దుష్టులను వెంటబెట్టుకొని గుంపుకూర్చి పట్టణమెల్ల **అల్లరిచేయుచు,** యాసోను ఇంటిమీదపడి వారిని జనుల సభయెదుటికి తీసికొని వచ్చుటకు యత్నము చేసిరి.

   **b. దేవుని శత్రువులు అల్లరి చేయుదురు:**

   కీర్తన 83:2 **నీ శత్రువులు అల్లరిచేయుచున్నారు** నిన్ను ద్వేషించువారు తల యెత్తి యున్నారు.

4. **అల్లరి చేయువారు విచారణ ఎదుర్కొంటారు:**

   అ. కా. 19:40 మనము ఈ గలిబిలినిగూర్చి చెప్పదగిన కారణమేమియు లేనందున నేడు జరిగిన **అల్లరిని గూర్చి మనలను విచారణలోనికి తెత్తురేమో** అని భయమవుచున్నది. ఇట్లు గుంపు కూడినందుకు తగిన కారణము చెప్పజాలమని వారితో అనెను.




5. **అల్లరి జరుగునప్పుడు నిజానిజాలు గ్రహించటం కష్టమౌతుంది:**

అ. కా. 21: 34 సమూహములో కొందరీలాగు కొందరాలాగు కేకలు వేయుచున్నప్పుడు **అల్లరిచేత అతడు నిజము తెలిసికొనలేక** కోటలోనికి అతని తీసికొనిపొమ్మని ఆజ్ఞాపించెను.

6. **అల్లరి జరుగు సమయంలో ఓర్పు కలిగి ఉండాలి :**

2 కొరింథీ 6:5 శ్రమలయందును, ఇబ్బందులయందును, ఇరుకులయందును, దెబ్బలయందును, చెరసాలలలోను, **అల్లరులలోను,** ప్రయాస ములలోను, జాగరములలోను, ఉపవాసములలోను మిగుల **ఓర్పుగలవారమై,**

7. **బరబ్బ అల్లరి నిమిత్తము చెరసాలలో వేయబడినాడు:**

లూకా 23:19 వీడు పట్టణములో జరిగించిన యొక **అల్లరి నిమిత్తమును నరహత్య నిమిత్తమును చెరసాలలో వేయబడినవాడు.**

**విశ్వాసులు ఎలా ఉండాలి?**

**A. పౌలు సంఘాములకు ఇచ్చిన హెచ్చరిక:**

**i. విశ్వాసులలో అల్లరులు ఉండకూడదు:**

2 కొరింథీ 12:20 ఎందుకనగా ఒకవేళ నేను వచ్చినప్పుడు మీరు నాకిష్టులుగా ఉండరేమో అనియు, నేను మీకిష్టుడనుగా ఉండనేమో అనియు, ఒకవేళ కలహమును, అసూయయు, క్రోధములును, కక్షలును, కొండెములును, గుసగుసలాడుటలును, ఉప్పొంగుటలును, **అల్లరులును ఉండు నేమో అనియు.**

**ii. అల్లరి విసర్జించాలి:**

ఎఫెసి 4:31 సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, **అల్లరి,** దూషణ, సకలమైన దుష్టత్వము మీరు **విసర్జించుడి.**

**B. అల్లరి ఎక్కడ ఉంటుంది :**

**iii. మత్సరమును, వివాదమును ఉన్న చోట అల్లరి, ప్రతి నీచ కార్యము ఉంటుంది:**

యాకోబు 3:16 ఏలయనగా, మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ **అల్లరియు ప్రతి నీచకార్యమును ఉండును.**

**iv. మనము అల్లరితో కూడిన ఆట పాటలు లేకుండా నడుచుకోవాలి:**

రోమా 13:13 **అల్లరితోకూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు,** కామవిలాసములైనను పోకిరి చేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను లేకయు, పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడుచుకొందము.




**ముగింపు:**

a. **దేవుని కొరకు కేకలు వేయటం అల్లరి కాదు:**

ఎజ్రా 3:12,13 మునుపటి మందిరమును చూచిన యాజకులలోను లేవీయుల లోను కుటుంబ ప్రధానులలోను వృద్ధులైన అనేకులు, ఇప్పుడు వేయబడిన యీ మందిరముయొక్క పునాదిని చూచి **గొప్ప శబ్దముతో ఏడ్చిరి.** అయితే మరి **అనేకులు సంతోషముచేత బహుగా అరచిరి.** ఏది సంతోష శబ్దమో యేది దుఃఖశబ్దమో జనులు తెలిసికొనలేకపోయిరి. జనులు గొప్ప ధ్వని చేసినందున **ఆ శబ్దము బహుదూరము వినబడెను**

b. **దేవునికి వ్యతిరేఖంగా కేకలు వేయటం అల్లరి:**

మత్తయి 27:24 **పిలాతు అల్లరి ఎక్కువగు చున్నదే** గాని తనవలన ప్రయోజనమేమియు లేదని గ్రహించి, నీళ్లు తీసికొని జనసమూహము ఎదుట చేతులు కడుగుకొనిఈ నీతిమంతుని రక్తమునుగూర్చి నేను నిరప రాధిని, మీరే చూచుకొనుడని చెప్పెను.

c. **దైవ సేవకుల వలన అల్లరి జరగదు. అపొస్తలుడైన పౌలు తన వలన అల్లరి జరగలేదు అని అధిపతితో విన్నవించుకున్నాడు:**

అ. కా 24:18 నేను శుద్ధి చేసికొనినవాడనై యీలాగు అప్పగించుచుండగా వారు దేవాలయములో నన్ను చూచిరి. నేను గుంపుకూర్చి యుండలేదు, **నావలన అల్లరి కాలేదు**. ఆసియ నుండి వచ్చిన కొందరు యూదులు ఉండిరి;

**బహు దూరమునకు వినబడేంత కేకలు వేసి, అరచి, ఏడ్చి, గొప్ప ధ్వని చేసిన ఇశ్రాయేలీయులను అల్లరి అని వాక్యంలో వ్రాయబడలేదు. కాని యేసు క్రీస్తును సిలువ వేయుము అని జనులు వేసిన కేకలను పరిశుద్ధ గ్రంధంలో అల్లరి అని వ్రాశారు.**

**ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు శాంతి కాముకులు. అల్లరిని ఇష్టపడని వారు. ప్రోత్సహించని వారు. అయినా మనలను అల్లరిపాలు చేసి మన చేత అల్లరి చేయించి మనలను అల్లరి మూకలుగా చిత్రీకరించే కుటిల ప్రయత్నాలు జరుగుతున్నాయి. క్రైస్తవులారా జాగ్రత్త. అల్లరిని అణచే దేవునికే మన ప్రార్ధనలు అప్పజెప్పుదాం. ఈ LENT కాలం లో ఓర్పును, సహనాన్ని నేర్చుకుందాం. అలవర్చుకుందాం క్రీస్తు ప్రేమ మీలో ఈ కార్యసిద్ధి జరిగించును గాక! ఆమేన్.**